# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

గురువారం | 02 అక్టోబరు, 2025 | పేజీలు :06


## కార్మికుల భద్రతే లక్ష్యం: ఎమ్మెల్యే



వివరాలు మెయిన్‌లో...

## రాష్ట్ర ప్రజలు
# ఆయురారోగ్యాలతో ఉండాలి



రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**ప్రజాపక్షం/ముత్తారం/మంథని :** తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యా ల తో ఉండాలని ఐటి శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం క మాన్ పూర్ మండల కేంద్రంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు భక్తిశ్రద్ధలతో పలు దుర్గామాత మండపాలను సందర్శించారు.కమా న్పూర్ పట్టణంలోని కిష్టంపల్లిలో శ్రీఆంజనేయ స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన దుర్గాదే వి, సుభాష్ నగర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గా దేవిని,చత్రపతి శివాజీ యు వసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గాదేవిని, వేణుగోపాల్ స్వామి దేవాలయంలో అమ్మవారిని ,జూలపల్లి ఆదర్శనగర్ లో దుర్గాదేవిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.ఈ సందర్భంగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబుమాట్లాడుతూ. .తెలంగాణ రాష్ట్ర ప్రజ లందరూ ఆరోగ్యంగా, సుఖశాంతులతో జీవించాలని కోరుకుంటున్నాను. ప్రజల సంక్షేమం కోసం కృషి చేయడం నాధర్మం" అని పేర్కొన్నారు.అనం తరం యూత్ సభ్యులు ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుని శాలువాతో సన్మానం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## 'హెల్పింగ్ హ్యాండ్స్'సేవలు
# అభినందనీయం

హెల్పింగ్ హ్యాండ్స్ చేస్తున్న ప్రజాహిత కార్యక్రమాల్లో నేను సైతం భాగస్వామిగా మారతానని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దు ద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఈ మేరకు బుధవారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలో హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 29 నిత్యావసర సరుకులను పేదలకు అందజేసే కార్యక్రమంలో పాల్గొన్నారు.




వివరాలు మెయిన్‌లో...

## 'నర్సరీ'ని సంరక్షించాలి



వివరాలు మెయిన్‌లో...

## హామీ మేరకు సంక్షేమ పథకాల అమలు
### ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ



వివరాలు మెయిన్‌లో...

ఇచ్చిన మాట ప్రకారం పథకాలన్నీ అమలు చేస్తున్నామని ప్రభుత్వ సలహా-దారు మహ్మద్ షబ్బీర్ అలీ అన్నారు. పట్టణంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరి-యంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక చెక్కులను ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్‌అలీ, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ బుధ-వారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్‌అలీ మాట్లాడుతూ ప్రభుత్వం అప్పుల కష్టాల్లో ఉన్న పేదలను ఆదుకోవటానికి మాత్రం ఏమాత్రం ఎవెను-కడుగు వేయద్దన్నారు. ఇది ప్రజల ప్రభుత్వమని గుర్తు చేశారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థినికి అభినందనలవెల్లువ



ప్రజాపక్షం/సుల్తానాబాద్:సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీవాణి జూనియర్ కళాశాల లో బైపీసీ ఇంటర్మీడియట్ విద్యను అభ్య సించి లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకొని వరం గల్ ప్రతిమా మెడికల్ కళాశాలలో డాక్టర్ ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థిని లిమ్రా సానియాను కళాశాల యజమా న్యంతో పాటు పలువురు అభినందించారు. శ్రీవాణి జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యను అభ్యసించిన లిమ్రా సానియాను సెక్రటరీ, కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక, ప్రిన్సిపల్స్ బాలసాని శ్రీనివాస్, బండారి కమలాకర్ లు అభినందించారు.

## దుర్గామాత ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

ప్రజాపక్షం/సుల్తానాబాద్ :దుర్గామాత ఆశీ స్సులు ప్రజలందరిపై ఉండాలని సుల్తానా బాద్ సిఐ సుబ్బారెడ్డి ఎస్ఐ శ్రావణ్ కుమార్ లు అన్నారు. బుధవారం మండల కేంద్రం లోని పూసాల భక్త మార్కండేయ దేవాల యంలో దుర్గామాత మండపాన్ని సంద ర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం భక్తులు అందించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని వడ్డించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దుర్గా నవరాత్రులలో భాగంగా పదవరోజు మైసాసుర మర్దని అవతారంలో అమ్మవారిని అలంకరించి అన్ని విధాల కాలుష్య శ్రీ చక్ర నవగ్రహ పంచపాలిక పూజలు నిర్వహించి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కో రడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమ ంలో ఎర్రబెల్లి సంతోష్ రావు, చైర్మన్ వలస నీలయ్య, వలస భాస్కర్, నల్ల శంకరయ్య పెగడ కిషన్, ఎలిగం శ్రీనివాస్, చొప్పరి సదయ్య శ్రీరాముల శంకర్ వడ్లూల రమేష్, పెగడ ఆంజనేయులు,, ఆగంఢ్ల,శ్రీనివాస్, చొప్పరి నరేష్,నాతోపాటు మహిళలు అధిక సంఖ్యలో కార్యక్రమంలోపాల్గొన్నారు.

## అందరికీ ఆత్మ బంధువు బిరుదు రాజమల్లు

పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : అందరి ఆత్మ బంధువు, బడుగు బలహీన వర్గాల ప్రియ తమ నేత పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు బిరుదు రాజమల్లు అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. స్వర్గీయ బిరుదు రాజమల్లు 75 జయంతి సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు వారిని గుర్తు చేసుకుంటూ సుల్తానాబాద్ పట్టణంలోని రాజమల్లు కాంస్య విగ్రహానికి వారి కుటుంబసభ్యులతో,స్థానిక నాయకు లతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివా ళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బిరుదు రాజమల్లు కుటుంబ సభ్యులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు,మాజీ కౌన్సిలర్లు, బిరుదు అభిమానులు, కాంగ్రెస్ నాయకులు,కార్యక ర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల ఐక్యత సంఘీభావమే విజయాల పునాది

తెలంగాణ ఎంప్లాయిస్ జెఎసి చైర్మన్ మారం జగదీశ్వర్



ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:ఉద్యోగుల ఐక్యత సంఘీభా వమే విజయాలకు పునాదిలాంటిదని తెలంగాణ ఎంప్లా యిస్‌జెఎసి చైర్మన్, టిఎన్‌జిఓస్ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ అన్నారు. ఉద్యోగులు ప్రతి సందర్భాన్ని ఉత్స వంలా చేసుకోవడం విశేషమని అభినందించారు. కరీంనగ ర్‌లో టిఎన్‌జిఓస్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సంఘ బాధ్యుడు కిరణ్‌కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను సభ్యుల సమక్షంలో స్థానిక టిఎన్‌జిఓస్ భవ న్‌లో ఘనంగా నిర్వహించారు. అదే విధంగా ఉద్యోగి మల్లా రాజేశ్వర్‌రావు పదవీ విరమన సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ శ్లాఘించారు. వ్యవసాయశా ఖలో ఎఒలుగా పదోన్నతి పొందిన అధికారులను సన్మానిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంప్లాయిస్ జెఎసిరాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ హాజరై ఉద్యోగుల స ంబరాల్లో పాలుపంచుకున్నారు. కార్యక్రమంలో టిఎన్‌జిఓ స్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డితో పాటు సెక్రటరీ సంగెం లక్ష్మణ్‌రావు, గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మడిపల్లి కాళీచరణ్ గౌడ్, కార్యదర్శి అరవింద్ రెడ్డి, నాయకులు నాగుల నరసింహ స్వామి, రాగి శ్రీని వాస్, గూడ ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హర్మీందర్ సింగ్, హరి కృష్ణ, బల్బీర్ సింగ్, మారుపాక రాజేష్ భరద్వాజ్, ఒంటెల రవీందర్ రెడ్డి, ఏవి రాజేశ్వర్‌రావు,మహిళా నాయకులు ,నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్ తదితరులున్నారు.

## కలెక్టర్‌కు పూల మొక్కను అందజేస్తున్న లాయక్ పాషా

కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్ట్ యూనియన్ నాయకులు




ప్రజా పక్షం/ వేములవాడ టౌన్: రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన హరిత గారిని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలి స్టుల సంఘం నాయకులు బుధవారం మర్యాదపూర్వ కంగా కలిశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా, ప్రధాన కార్యదర్శి సామల గట్టు, ఎలక్ట్రా నిక్ మీడియా ప్రధాన కార్యదర్శి మామగారి మహమ్మద్ అజీమ్, కోశాధికారులు అందె దేవేందర్, సయ్యద్ కలీం లతో పాటు జర్నలి స్టులు పూల మొక్కను అందజేసి శుభాకాం క్షలు తెలిపారు. అనం తరం మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా లోని అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డుల అంశాల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో తంగళ్ళపల్లి ప్రెస్ క్లబ్ అధ్య క్షులు శ్రీనివాస్, కార్యవర్గం, ఇల్లంతకుంట ప్రెస్ క్లబ్ అధ్య క్షులతోపాటు కార్యవర్గం, ఎల్లారెడ్డిపేట ప్రెస్ క్లబ్ అధ్య క్షులు సంపత్ కుమార్ తో పాటు సభ్యులు పాల్గొన్నారు.

## మెడికల్ సీట్లు సాధిస్తున్న జూనియర్ కళాశాల విద్యార్థులు

ప్రజాపక్షం/గొల్లపల్లి :జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన విద్యార్థులు వరుసగా మెడికల్ సీట్లు సాధిస్తున్నారని కళా శాల ప్రిన్సిపల్ ఏనుగుల మల్లయ్య అన్నారు .ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మా కళాశాలలో గత సంవ త్సరం చదివిన మహేందర్ అనే ద్యార్థికి నిర్మల్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు వచ్చిందని ,ఈ సంవత్సరం కూడా కళాశాల విద్యార్థి చందం రాకేష్ కు,ఇటీవల జరి గిన మెడికల్ కౌన్సిలింగ్లో హైదరాబాద్ పటాన్ చెరువు లోని టి ఆర్ ఆర్ ఎం ఐనోల్ మెడికల్ కళాశాలలో సీటు వచ్చిం దని వారు తెలిపారు.కళాశాలలో చదివిన విద్యార్థి చందం రాకేష్ కు మెడికల్ సీటు వచ్చిన శుభ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఏనుగుల మల్లయ్య తో పాటు అధ్యాపక బృందం అతనిని అభినందిం చారు .అనంతరం విద్యార్థి రాకేష్ మాట్లాడుతూ గత సంవ త్సరం కళాశాల ప్రిన్సిపాల్ ఇచ్చిన ,సలహాలు ఉపాధ్యా యులు అందించిన సహకారంతోనే నేను ఈరోజు మెడికల్ సీటు సాధించానని అందుకు నేను ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రుణపడి ఉంటానని తెలిపారు. ఏ విద్యార్థికి అయినా అధ్యాపకుల సహకారం తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉండి కష్టపడితే కచ్చితంగా సీటు సాధించవ చ్చని విద్యార్థులకు తెలియజేశారు.

## స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరపాలి

తహసీల్దార్ శ్రీనివాస్ దేశ్ పాండే



ప్రజాపక్షం/ హాజీపూర్:హాజీపూర్ మండలంలో జరగనున్న 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించాలని హాజీపూర్ మండల ఎన్నికల ప్రవర్తన నియ మావళి నోడల్ అధికారి, ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ లీడర్, తహశీల్దార్ శ్రీనివాస రావు దేశ్ పాండే అధికారులను ఆదే శించారు. బుధవారం ఎంపిడిఓ శ్రీనివాస్, ఎస్ఐ స్వరూప్ రాజ్‌తో కలిసి మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పాలన అధికారులు, ఇతర అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రవర్తన నియమావళిని మండ లంలో పకడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుం టున్నామని తెలిపారు. 24 గంటలలో ప్రభుత్వ కార్యాల యాల వద్ద, 48 గంటలలో పబ్లిక్ ప్లేసెస్ లలో, 72 గంట లలో పూర్తిగా రాజకీయ పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలు, ఇతర ప్రచార సామగ్రిని తొలగించాలని పంచాయతీ కార్య దర్శులను ఆదేశించారు. ఓటర్లను ప్రభావితం చేసే అంశా లపై ప్రత్యేక దృష్టి సారించి, ఎన్నికల ప్రవర్తన నియమావ ళిని ఖచ్చితంగా అమలు చేయాలని ఆయన స్పష్టం చేశారు. జెడ్‌పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు 2వ విడతలో, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు 3వ విడతలో నిర్వహించడం జరు గుతుందని ఆయన పేర్కొన్నారు. అధికారులందరి సమన్వ యంతో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని ఎంపి డిఒ శ్రీనివాస్ అన్నారు. గ్రామాలలో ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా ప్రణాళిక చేస్తున్నామని, ఏ సమస్య వచ్చినా వెంటనే పోలీస్ వారి దృష్టికి తీసుకురా వాలని ఎస్ఐ స్వరూప్‌రాజ్ సూచించారు. నిష్పక్షపాతంగా, శాంతియుతంగా ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖ 24/7 అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో మండల అధికారులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో దసరా వేడుకలు జరుపుకోవాలి

ముత్తారం ఎస్ఐ రవి కుమార్



ప్రజాపక్షం/ముత్తారం : ప్రశాంత వాతావర ణంలో దసరా పండగ వేడుకలు జరుపుకో వాలని ముత్తారం ఎస్ఐ ఎన్.రవికుమార్ మండల ప్రజలకు సూచించారు. ఎక్కడా కూడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పండగ వేడుకలను శాంతి యుతంగా జరుపుకొని పోలీసులకు సహకరిం చాలని సూచించారు.ప్రధానంగా యువకులు మద్యం సేవించి రోడ్లపైకి వచ్చి హంగామా సృష్టించడం, మహిళలను, యువతులను పట్ల దురుసుగా ప్రవర్తించడం లాంటివి చేస్తే చర్యలుం టాయని హెచ్చరించారు. అంతేగాకుండా పోలీసులు నిరంతరం గస్తీ కాస్తారని తెలిపారు. మండల పరిధిలోని గ్రామాల్లో ప్రజలు దుర్గా మాత నిమజ్జన ర్యాలీలు ఉదయం 6గంటల నుంచి రాత్రి 10గంటల లోపు ముగించుకోవాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ ఐ హెచ్చరించారు.

## మాజీ ఎంపిటిసి పిల్లి చంద్రశేఖర్‌కు మంత్రి శ్రీధర్ బాబు పరామర్శ



ప్రజాపక్షం /రామగిరి:పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రం లోని పిల్లిపల్లి గ్రామానికి చెందిన కమాన్ పూర్ 2 మాజీ ఎంపీటీసీ పి ల్లి చంద్రశేఖర్ ను బుధవారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దు ద్దిల్ల శ్రీధర్ బాబు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఇటీవల పిల్లి చంద్రశేఖర్ అనారోగ్య బారిన పడటం తెలిసిన విషయ మే. ఈ నేపథ్యంలో మంత్రి శ్రీధర్ బాబు ఆయన స్వగృహానికి వచ్చి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని జాగ్రత్తగా ఉండాలని సూచిం చారు ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు, పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, నాగ పెల్లి మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, అంబీర్ శ్రీని వాస్ పటేల్, మల్యాల మహేష్, పిట్టల తిరుపతి,తదితరులు ఉన్నారు.

## ఎడ్లబండ్లపై దసరా ర్యాలీ

రాజన్న క్షేత్రంలో ముందస్తు దసరా సంబరాలు



ప్రజా పక్షం/ వేములవాడ : దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న వేముల వాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రంలో దసరా ఉత్సవాలు ముంద స్తుగా ప్రారంభమయ్యాయి. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయ కులు ప్రతాప రామకృష్ణ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన రహదారి గుండా ఎడ్ల బండి ర్యాలీ నిర్వహించారు. అనంతరం మహాలక్ష్మి వీధి లోగల జమ్మిచెట్టు వద్ద ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. కార్య క్రమంలో పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ తో పాటు భాజపా నాయ కులు, కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వేములవాడలో మాంసం విక్రయాలు జరిగితే కఠిన చర్యలు

మున్సిపల్ కమిషనర్

ప్రజా పక్షం/ వేములవాడ: వేములవాడ లో రెండవ తేదీ గురువారం గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలోని చికెన్, మటన్, చేపల దుకాణదారులు విక్రయాలు చేయరాదని, నిబంధనలు ఉల్లంఘించి మాంసం విక్రయాలు చేస్తే మున్సిపల్ చట్టం 2019 కఠిన చర్యలు తీసుకోబడును అని వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# అంగరంగ వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** శ్రీ నవదుర్గ శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా జరిగాయి. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని లక్ష్మీ పూర్ గ్రామంలో నిర్వహిస్తున్నటువంటి శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా పదవ రోజు శ్రీ మహిషాసుర మర్దిని దేవి మాత అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. నలుపు రంగు చీరలో అమ్మవారిని అలంకరించగా అమ్మవారికి ఇష్టమైన వడపప్పు పానకం సాయంత్రం పాయసం బెల్లం అన్నం నైవేద్యంగా సమర్పించారు. సాయంత్రం,మహిళలు బోనాలు ఒడిబియ్యం సమర్పించారు. మహిళలు ఉపవాస దీక్షతో భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బెల్లం బియ్యంతో వండిన బోనాలను భక్తులు ఎత్తుకొని డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా, యువతులు నృత్యాలు చేస్తూ గ్రామస్తులు, మహిళలు, పిల్లలు అందరూ ఉత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. బోనాల ఊరేగింపుతో గ్రామం మొత్తం ఉత్సాహభరితంగా మారి పండగ వాతావరణం నెలకొంది. అనంతరం అమ్మవారికి బోనం సమర్పించి, కొబ్బరికాయలు కొట్టి తమ మొక్కులు చెల్లించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. బోనాల సందర్భంగా చిన్నారులు యువతులు వివిధ వేషధారణలో కనిపించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, ప్రజలు, మహిళలు భవాని దీక్ష పరులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొత్త జయపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ :** మైత్రి గ్రూప్స్ చైర్మన్ కొత్త జయపాల్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు కరీంనగర్ జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాలు, పట్టణాలలో కొత్త జైపాల్‌రెడ్డి మిత్రమండలి సభ్యులు, ఆయన అభిమానులు కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. కరీంనగర్‌లోని జ్యోతినగర్‌లో గల మైత్రి టవర్‌లో మైత్రివానల్ ఎండి బొల్లినేని సుజన్‌రావు, మిత్రమండలి సభ్యులు దువ్వంతుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, టపాసులు పేల్చి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కొత్త జయపాల్‌రెడ్డి మున్ముందు మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. అదే విధంగా గంగాధర మండలం మంగపేట గ్రామంలో బైరి గంగారెడ్డి ఆధ్వర్యంలో సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. వికలాంగులైన లింగాల లచ్చవ్వకు రూ.5వేలు, అనారోగ్యంతో బాధపడుతున్న ఆడెపు మల్లేశంకు రూ.5వేలను గంగారెడ్డి అందజేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అగ్రహారంలోని హనుమాన్ దేవాలయంలో నాగారపు సత్యనారాయణ, గోపాల్‌రావు ఆధ్వర్యంలో జయపాల్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకల సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. మండపల్లి రమేష్, నాగారపు సత్యనారాయణ, రాసూరి సంజీవ్, పెంచాల మల్లేశం, మోతె శ్రీహరిరెడ్డి, సంకటి శ్రీనివాస్, ప్రసాద్, దామోదర్, తిరుపతి, సుబ్బు, సుమన్‌లున్నారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం బతికెపల్లి గ్రామంలో మాజీ ఎంపిటిసి క్యాస జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. గంగాధర మండలం లక్ష్మీ దేవిపల్లిలో మిత్రమండలి సభ్యుడు గుర్రం లావణ్య రాజిరెడ్డి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేపట్టారు. రామడుగు మండలం గోపాల్‌రావుపేటలో ఎడవెల్లి మధుసూధన్‌రెడ్డి, ముదిగంటి సంతోష్‌రెడ్డి, నేరెళ్ల వెంకట్, అంజయ్య, ప్రశాంత్‌రెడ్డి, రాజిరెడ్డి, మధు, కమలాకర్‌రెడ్డి, సాత్విక్ రెడ్డి, శ్రీను, కర్ణాకర్, భాస్కర్‌రెడ్డిలు పాల్గొని కేక్ కట్ చేశారు. గంగాధర మండలం గట్టుబూత్కూర్ చౌరస్తాలో కాంపల్లి రామాంజనేయులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. తిరుపతి, రాజు, ప్రసాద్, రాజు, రిక్కి, శివ, ప్రభాకర్ తదితరులున్నారు.

## పోలీసు స్టేషన్‌కు టీవి అందజేసిన రెడ్‌స్టార్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు

**ప్రజాపక్షం/కొడిమ్యాల :** జగిత్యాల కొడిమ్యాల మండల కేంద్రంలోని రెడ్ స్టార్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు మండల కేంద్రంలో దేశభక్తి పెంపొందించే కార్యక్రమంలో భాగంగా నిత్య జనగణమన కార్యక్రమాన్ని గత 8 సంవత్సరాల నుండి నిర్వహిస్తున్నారు. అదేవిధంగా కొడిమ్యాల గ్రామ మరియు మండలంలోని వివిధ గ్రామ మరియు మండలంలోని వివిధ గ్రామాల పరిరక్షణలో భాగంగా సీసీ కెమెరాలు పనిచేసే విధానం టీవిలో పర్యవేక్షించడానికి కొడిమ్యాల పోలీస్‌స్టేషన్‌కు ఎస్సై సందీప్ కుమార్‌కి రెడ్ స్టార్ ఫ్రెండ్స్ యూత్ కొడిమ్యాల సభ్యుల తరపున బుధవారం ఎల్ఇడి టీవిని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై సందీప్‌కుమార్ మాట్లాడుతూ యూత సభ్యులు గ్రామాలకు సహాయ సహకారాలు అందిస్తు, గ్రామాలను పరిరక్షణలో ఉంచుకోవాలని, మండల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలుపుతూ, టీవిని అందించిన రెడ్ స్టార్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులకు గ్రామ సభ్యులకు , ( గ్రామ పజల తరపున ధన్యావాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ స్టార్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** జూలపల్లి మండల కేంద్రంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య జన్మదిన వేడుకలు నిర్వహించారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు అమరగాని ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక దుర్గామాత మంటపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్వీట్స్ పంచిపెట్టారు. ఈ సందర్భంగా ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ పెద్దపల్లి ముద్దుబిడ్డ మన ప్రాంతవాసి మల్కా కొమురయ్య ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా కరీంనగర్ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించడం మనకు గర్వకారణం అన్నారు. ఆయన పెద్దపల్లి ప్రాంత అభివృద్ధిలో కీలక భూమిక పోషించాలని, భారతీయ జనతా పార్టీలో కీలకంగా వ్యవహరించడమే కాకుండా రాబోయే రోజుల్లో వారు ఇంకా ఉన్నత పదవులు అధిరోహించాలని అమ్మవారిని వేడుకుంటున్నట్లు చెప్పారు. జూలపల్లి మండల ప్రజలు బిజెపి కార్యకర్తల పక్షాన మల్కా కొమురయ్య కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ కొమ్మ ఐలయ్య, పెద్దల ఐలయ్య, ఎంపీ కొమురయ్య, కంచి శ్రీనివాస్, మెండే నర్సయ్య, మేరుగు కనుకయ్య,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**ప్రజాపక్షం/జగిత్యాల :** జగిత్యాల జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో బుధవారం సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. తీరొక్క పువ్వులతో బతుకమ్మలను అందంగా పేర్చిన మహిళలు సాయంత్రం వేళలో గ్రామ కూడళ్ల వద్ద పెట్టి వాటిచుట్టూ వలయాకారంగా చప్పట్లు కొడుతూ రామ రామ ఉయ్యాలో...రామనే శ్రీ రామ ఉయ్యాలో...ఒక్కేసి పువ్వేసి చందమామ...ఒక్క జాములాయే చందమామ...అంటూ పాటలు పాడుతూ రాత్రి దాకా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయం ఉట్టిపడేలా బతుకమ్మ ఆడి సంబరాలు జరుపుకున్నారు. ఉదయాన్నే లేచి మహిళలు తలంటూ స్నానాలు ఆచరించి తంగేడు, గునుగు, బంతి, కట్ల, చామంతి , పట్టుకుచ్చులు తదితర పూలతో బతుకమ్మలను పేర్చిపైన గౌరమ్మను ఉంచి దేవుడి ముందు పెట్టి మొక్కి కూడలి వద్ద ఉంచి మహిళలు ఆడిపాడి సమీపంలోని చెరువులు, వాగులు కాలువలో బతుకమ్మలను నిమజ్జనం చేసి మహిళలు ఒకరికి ఒకరు గౌరమ్మ పసుపును పెట్టుకొని, సత్తు పిండి వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. జగిత్యాల రూరల్ మండలం పొలాస లలితామాత ఆలయంలో ఫౌండరి ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప, ఉటూరి హరిత, పాంపట్టి సులోచన, ఉటూరి అర్చన వనజ తదితరులు సాంప్రదాయ పద్ధతిలో బతుకమ్మ ఆడారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/చొప్పదండి :** మండలంలోని పలు బాధిత కుటుంబాలను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు. కాట్నపల్లి గ్రామానికి చెందిన ట్రైనీ ల్యాండ్ సర్వేయర్ లింగంపల్లి విశ్వతేజ ఇటీవల ప్రమాదవశాత్తు వాగులో పడి మరణించగా ఉన్న ఒక్క కొడుకు దూరమైన ఆ తల్లి దండ్రులను ఓదార్చి రూ.10వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడంతో పాటు ఇటీవల మృతిచెందిన మాజీ వార్డు సభ్యులు గుండ లింగమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం సాంబయ్యపల్లె గ్రామానికి చెందిన మండల మనహర్ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. తదుపరి ఇటీవల మండల కేంద్రానికి చెందిన అంబేద్కర్ సంఘం నాయకులు కల్లెపల్లి అరవింద్ తండ్రి కల్లెపెల్లి ఆనందం మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి బిసి కాలనీకి చెందిన కొంకటి సందీప్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి తల్లిదండ్రులను ఓదార్చి కుటుంబానికి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట పార్టీ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మునిగాల చందు, పురం రాజేశం, రంగన్న, రాజేందర్, విద్యాసాగర్‌లున్నారు.

## సెప్టెంబర్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాల వెల్లడి



**ప్రజాపక్షం/రామగిరి :** సెప్టెంబర్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను రామగుండం 3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ నెలలో రామగుండం 3 ఏరియాకు నిర్దేశించిన 4.40 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 3.10 లక్షల టన్నులు అనగా 70 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, నిర్దేశించిన 9.50 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబి (మట్టి) వెలికితీత లక్ష్యానికి గాను, 14.06 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 148 శాతం ఓబి (మట్టి) వెలికి తీయడం జరిగిందని, అదేవిధంగా 4.14 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. తదుపరి గనులవారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ సెప్టెంబర్ నెలలో ఓ.సి.పి1 గనికి నిర్దేశించిన 2.40 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 1.20 లక్షల టన్నులు అనగా 50 శాతం, ఓ.సి.పి2 గనికి నిర్దేశించిన 2.00 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 1.90 లక్షల టన్నులు అనగా 95 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కోరారు. ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడానికి కృషి చేయాలన్నారు. వర్షకాలానికి అనుగుణంగా తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. సింగరేణియులకు, వారి కుటుంబ సభ్యులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్పీ కార్యాలయంలో ఆయుధ, వాహన పూజలు

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్ :** విజయదశమి పండుగ ప్రజలకు అన్ని రంగాలలో విజయం చేకూర్చాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ ఆకాంక్షించారు. బుధవారం జగిత్యాల జిల్లా పోలీసు కార్యాలయంలోని ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగంలో ఆయుధ పూజ, వాహన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్‌కుమార్ మాట్లాడుతూ విజయదశమి పర్వదినోత్సవం అందరికి సుఖ సంతోషాలు కలిగించాలని దుర్గ అమ్మవారిని కోరారు. జగిత్యాల జిల్లా ప్రజలకు పోలీస్ అధికారులకు, సిబ్బందికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు ఓట్లు అడిగే అర్హత లేదు

### అన్ని స్థానాల్లో బిజెపిదే పైచేయిగా నిలుస్తుంది

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్ర రావు



**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:**స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు మెంబర్ నుంచి జడ్పిటిసి వరకు అన్ని స్థానాల్లో బిజెపి పోటీ చేస్తుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు వెల్లడించారు. కరీంనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను సాధిస్తామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా అభ్యర్థుల ఎంపిక కార్యక్రమం మొదలైందన్నారు. మొదట జడ్పిటిసి అభ్యర్థులను డిక్లేర్ చేయాలని, ఏకగ్రీవంగా ఉన్న చోట బీఫాం ఇవ్వాలన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు ఓట్లు అడిగే అర్హత లేదని ఘాటుగా బదులిచ్చారు. స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిన పార్టీ బిఆర్ఎస్ అన్నారు. కేంద్ర నిధులను దారి మళ్లించి గ్రామాలను దెబ్బతీశారని, ఆనాడు సర్పంచులు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి కల్పించాయన్నారు. తాజా మాజీ సర్పంచులు పడిన యాతన వర్ణనాతీతమని, పంచాయతీలకు కరెంటు బిల్లులు సైతం కట్టలేని దుస్థితికి తీసుకొచ్చారన్నారు. కాంగ్రెస్ అనేక వాగ్దానాలు చేసిందని, రైతు భరోసా ఇవ్వడం లేదన్నారు. పిఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద కేంద్రం క్రమం తప్పకుండా రైతుల అకౌంట్‌లో నిధులు జమ చేస్తోందన్నారు. ఉచితంగా బియ్యంతో పాటు గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే జరుగుతుందన్నారు. రోడ్లు, నర్సరీలు, ఇంటింటికీ నీళ్లు సహా గ్రామాల్లో కొనసాగుతున్న పనులన్నీ కేంద్ర నిధులతో జరుగుతున్నవేనని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ రాష్ట్రాన్ని దోపిడీ చేస్తే కాంగ్రెస్ పార్టీ మోసాలు చేస్తోందన్నారు. బిజెపి మాత్రం అభివృద్ధిపైనే మాట్లాడుతోందన్నారు. బిజెపిని ఆదరించాలని కోరుతున్నానని, గ్రామాలకు రూ.40 వేల కోట్లు ఎరువుల పేరుతో సబ్సిడీ ఇస్తోందన్నారు. ఎరువుల పంపిణీ చేతగాక కృత్రిమ కొరతకు పూర్తి బాధ్యులు కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. ఇటీవల లక్ష మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని, ఖరీఫ్ సీజన్‌లో పూర్తిస్థాయిలో ఎరువులను పంపిణీ చేస్తున్నామన్నారు. బిజెపిని గెలిపిస్తే కేంద్ర నిధులు తీసుకొస్తామన్నారు. గ్రామాలు బాగుపడాలంటే బిజెపిని గెలిపించాలని, 42 శాతం రిజర్వేషన్ల సవరణ అప్పుడే చేస్తే ఈ సమస్య వచ్చేది కాదన్నారు. స్థానిక ఎన్నికలు నిర్వహించాలనే చిత్తశుద్ధి లేదని, అందుకే రెండేళ్ల జాప్యం చేశారన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు తప్పని పరిస్థితుల్లో ఇష్టం లేకపోయినా కేంద్రం నిధుల కోసం ఎన్నికలు నిర్వహిస్తున్నారన్నారు. బిజెపి బిసి రిజర్వేషన్లకు కట్టుబడి ఉందన్నారు. ఎన్నికలు జరగాలన్నదే బిజెపి అభిమతమని చెప్పారు. కోర్టుకు కాంగ్రెస్ నేతలే వెళ్లినట్లున్నారని, రాజ్యాంగ బాధ్యతను కాంగ్రెస్ తీసుకోవాలన్నారు. ఎన్నికలు జరిపి తీరాలని కోరుతున్నానని, దేశంలో రిజర్వేషన్లకు సంబంధించి వివిధ రాష్ట్రాల్లో అనేక సామాజిక సమస్యలుంటాయన్నారు. రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత రాష్ట్రానికే అని వెల్లడించారు.

## అమ్మవారి దీవెనలు అందరిపై ఉండాలి

### దుర్గామాతలను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట



**ప్రజాపక్షం/ముత్తారం/మంథని :** దుర్గామాత అమ్మవారి దీవెనలు, ఆశీస్సులు అందరిపై ఉండాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వేడుకున్నారు. దేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామంలోని హనుమాన్ ఆలయం, కమాన్ పూర్ గ్రామంలో సుభాష్ నగర్‌లో, కిష్టంపల్లె హనుమాన్ ఆలయంలో బాపూజీ నగర్ లో, చత్రపతి శివాజీ యువసేన గుండారం గ్రామంలో భవాని యూత్, రాజేందర్ నగర్ లో ప్రతిష్టించిన దుర్గామాతలను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గ ప్రజలు అమ్మవారి దీవెనలతో సంతోషంగా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌ను సన్మానించారు.

**ఘనంగా దుర్గాదేవికి భోనాలు**

దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఖమ్మంపల్లి గ్రామంలోని లీడర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా మాత వద్ద బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారి వద్ద మహిళలు బోనాలు వండారు. అనంతరం గ్రామంలోని విధుల వెంట జోగినిలు బోనాలు ఎత్తుకొని నాట్యం చేశారు.ఈ సందర్భంగా మహిళలు తోపాటు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శాతవాహన డిగ్రీ ఇన్‌స్టంట్ పరీక్షల ఫలితాల విడుదల




**ప్రజాపక్షం/కరీంనగర్:**డిగ్రీ ఆఖరు సంవత్సరంలో ఒక సబ్జెక్ట్ ఫెయిల్ అయిన విధ్యార్థుల కొరకు నిర్వహించిన ఇన్‌స్టంట్ పరీక్షల ఫలితాలను బుధవారం విడుదల చేశారు. పూర్తి వివరాలకు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ సంప్రదించాల్సిందిగా పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ డి.సురేష్ కుమార్ తెలిపారు.

## రాంలీలాను విజయవంతం చేయండి

### రామ్‌లీలా ఉత్సవ సమితి కన్వీనర్ కటకం మహేష్ పిలుపు



**ప్రజాపక్షం/చొప్పదండి:**విజయదశమిని పురస్కరించుకుని చొప్పదండి హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించే రాంలీలా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రామ్‌లీలా ఉత్సవ సమితి కన్వీనర్ కటకం మహేష్ పిలుపునిచ్చారు. చొప్పదండి పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాల క్రీడా మైదానంలో రాంలీల కార్యక్రమ ఏర్పాట్లను ఎస్సై నరేష్ రెడ్డి, కమిటీ సభ్యులు పరిశీలించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి యేటా మాదిరిగానే ఈ యేడాది నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు, వక్తల ప్రసంగాలతో కార్యక్రమానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. హిందూ బంధువులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో విహెచ్‌పి అధ్యక్షుడు పడకంటి క్రిష్ణ, వ్యవస్థా ప్రముఖ్ చేపూరి సత్యనారాయణ, హిందూ ఉత్సవ సమితి కన్వీనర్ ఎన్నం మునీందర్, కో కన్వీనర్లు మొలుమూరి రమేష్, నాయకులు బత్తిని ప్రశాంత్, మంచికట్ల మల్లేశం, దూస రాము, దండె మహేష్, గుండేటి శివశంకర్, చల్ల అనూష్, తాడూరి రామకృష్ణ, శివకృష్ణ, జిట్ట కుమార్, గుర్రం సమర్‌రెడ్డి, పూదరి మధు, గుర్రం ఆనందరెడ్డి, దండె సత్యానందం, మోలుమురి అశోక్, అర్దవెల్లి శ్రీనివాస్, స్వర్గం మహేష్ తదితరులున్నారు.

## జిల్లా గ్రంధాలయానికి రెండు కంప్యూటర్‌ల వితరణ

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:**లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320జి రీజియన్ 8 చైర్మన్ లయన్ రేకులపల్లి శశాంక పుట్టినరోజు సందర్భంగా వారి యొక్క ఆర్థిక సహాయంతో పెద్దపల్లి జిల్లా కేంద్ర గ్రంధాలయమునకు పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే అభ్యర్థుల సౌకర్యం కోసం రెండు కంప్యూటర్స్ ను బుధవారం రోజున జిల్లా గ్రంధాల కేంద్రంలో బహుకరించడం జరిగిందని లయన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా రీజియన్ చైర్మన్ లయన్ రేకులపల్లి శశాంక మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఉన్న గ్రంధాలయానికి అనేక మంది పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే నిరుద్యోగులు వచ్చి చదువుకుంటున్నారని, వారికి ఇంటర్నెట్ ఆన్‌లైన్ ద్వారా కావలసిన సమాచారాన్ని సేకరించడం కొరకు రెండు కంప్యూటర్‌లు బహూకరించినట్లు తెలిపారు.డోనార్ లయన్ రేకులపల్లి శశాంక తో పాటు గ్రంధాలయం ఇన్‌చార్జి మహమ్మద్ గఫార్, లయన్ రేకులపల్లి సుష్మ, జోన్ చైర్మన్ లయన్ సాదుల వెంకటేశ్వర్లు, డిస్ట్రిక్ట్ మైక్రో కాబినెట్ మెంబర్ లయన్ బెల్లంకొండ జయపాల్ రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ లు లయన్ కావేటి రాజగోపాల్, లయన్ వేల్పుల రమేష్, క్లబ్ సెక్రటరీ లయన్ మీసాల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు లయన్ జక్కుల సాయిలు, సీనియర్ సభ్యులు లయన్ మట్ట రాంరెడ్డి,లయన్ దుబాసి కుమార్, పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### డిఎంఅండ్‌హెచ్ఒ డా.వెంకటరమణ



**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:**కరీంనగర్‌లోని సప్తగిరికాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, పిఓఎంహెచ్ఎన్ డాక్టర్ సన జవేరియాతో కలిసి తనిఖీ చేశారు. హాజరు పట్టికను, అవుట్ పేషెంట్ రిజిస్టర్లను ఇతర రికార్డులను వెరిఫై చేశారు. ఎన్‌సిడి రిజిస్టర్లలో అధిక రక్తపోటు, షుగర్ వ్యాధికి సంబంధించి పేషెంట్లకు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్న మందుల వివరాల రికార్డులను పరిశీలించారు. వ్యాధి నిరోధక టీకాలకు సంబంధించిన వ్యాక్సిన్‌లను నిల్వ ఉంచే ఐఎల్ఆర్‌ను పరిశీలించి దాని ఉష్ణోగ్రతల నమోదు రికార్డులను తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రం పరిశుభ్రతను పరిశీలించి అన్ని వేళలా క్లీన్‌గా ఉంచుకోవాలన్నారు. పార్మసీ స్టోర్స్‌లో సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందుల నిల్వలను పరిశీలించారు. ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంపులలో స్క్రినింగ్ జరిగిన మహిళలను రీస్క్రినింగ్ పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో పిఒ ఎంహెచ్ఎన్ డాక్టర్ సన జవేరియా, పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సాఫీర్ హుస్సేన్, సంబంధిత వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పండగపూట మహిళా కార్మిక కుటుంబాలు పస్తులు

### స్పందించిన మంత్రి



**ప్రజాపక్షం/ముత్తారం/మంథని :** మంథని ప్రభుత్వ హాస్పటల్,మాత శిశు కేంద్రంలో పనిచేస్తున్న కార్మికులకు గత ఆరు నెలలుగా వేతనాలు రావడం లేదని సీఐటీయూ ఆధ్వర్యంలో మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం మంత్రి సహాయకులు ఆకుల చంద్రశేఖర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ రెక్కాడితే గాని డొక్కాడని కార్మికులకు ఆరు నెలలుగా వేతనాలు ఇవ్వకుంటే వారి కుటుంబాలను ఎలా పోషించుకుంటారన్నారు. అదేవిధంగా సబ్ కాంట్రాక్టర్ కార్మికులను బలవంతంగా విధుల నుండి తొలగిస్తున్నారని వేతనాలు అడిగిన కార్మికుల పట్ల బెదిరింపులకు పాల్పడుతూ అక్రమంగా తొలగిస్తున్నారని కార్మికులకు జీవో ప్రకారం వేతనాలు ఇవ్వకుండా జీతంలో సగం కోత విధిస్తున్నారని విమర్శించారు. కార్మికులకు ఈరోజే వేతనాలు అకౌంట్ లో పడాలని అప్పటిదాకా ఇక్కడి నుండి వెళ్లే పరిస్థితి లేదన్నారు. స్పందించిన పిఎ మంత్రితో ఫోన్ లో మాట్లాడి పరిస్థితిని తెలియజేయగా మంత్రి వెంటనే స్పందించి పెద్దపల్లి డిసిహెచ్‌తో మాట్లాడి ఈ రోజే కార్మికుల ఎకౌంట్ లో వేతనాలు వేయాలని వేతనాలు అందించడంలో నిర్లక్ష్యం చేసిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మంథని లింగయ్య, కార్మికులు శ్రావణ్, భరత్, చంద్రయ్య, రమదేవి, పూర్ణిమ,ఓదక్క తో పాటు కార్మికులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూంల పరిశీలన



**ప్రజాపక్షం/పెద్దపల్లి :**బుధవారంజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపెల్లి జిల్లాలోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల, రామగిరి లో ని జెఎన్‌టి యుమ ంథని ఇంజనీరింగ్ కళాశాల, గోదావరిఖనిలోని ప్ర భుత్వ డిగ్రీపిజికళాశాలలను స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు నిమిత్తం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ, డిసిపి కరుణాకర్ లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగామాట్లాడుతూమదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో పెద్దపల్లి నియోజకవర్గం పరిధిలోని 6 మండలాలు , రామగిరి మండలంలోని జేఎన్టియు కళాశాలలో మంథని నియోజకవర్గ పరిధిలోని 4 మండలాలు, గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ మరియు పి.జి (గోదావరిఖని) కళాశాలలో పాలకుర్తి, అంతర్గం, ధర్మారం, మ ండలాలకు సంబంధించిన బ్యాలెట్ బాక్సులు భద్రపర్చేందుకు స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు.స్ట్రాంగ్ రూమ్ ఏ ర్పాట్లు, కౌంటింగ్ నిర్వహణ సంసిద్ధత ను కలెక్టర్ పరిశీలించారు. మ ంథని, గోదావరిఖని నియోజకవర్గం సంబంధించి 7 మండలాలకు స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ అక్టోబర్ 23న, పెద్దపల్లి నియోజకవర్గానికి సంబంధించి 6 మండలాలకు పోలింగ్ అక్టోబర్ 27న జరుగుతుందని అన్నారు.ఈ పర్యటనలో జెడ్‌పిసిఇఒ నరేందర్, ఆర్‌డిఒలుగంగయ్య, సురేష్, తహసీల్దారులు, ఎంపిడిఒలు, పోలీస్ అధికారులు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన గ్రూప్ 1 ఉద్యోగి



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :**సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను ఇటీవలె నియమితులైన గ్రూప్ 1 ఉద్యోగి అగుమామిడి అఖిల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.సెప్టెంబర్ 25న విడుదలైన గ్రూప్ 1ఫలితాలలో రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామానికి చెందిన అగుమామిడి అఖిల్ రెడ్డి 475.5 మార్కులు, 176 వ ర్యాంక్ రావడంతో పెద్దపల్లి అసిస్టెంట్ ఆడిట్ అధికారిగాగా ఎంపిక అయ్యారు. సెప్టెంబర్ 27న ముఖ్యమంత్రి చేతుల మీదుగా అపాయింట్మెంట్ ఆర్డర్స్ తీసుకున్న తర్వాత బుధవారం కలెక్టరేట్ లోని ఛాంబర్ లో కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి, అసిస్టెంట్ ఆడిట్ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు.

# ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు





**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండల కేంద్రంలో, అలాగే జాన్కంపేట్, మంగళ్పాహాడ్, దుబ్బతండా, ఏఆర్పి క్యాంప్, ఠాణాకలాన్ తదితర గ్రామాలలో శరన్నవ రాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. నిర్వహకులు అమ్మవారి ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల తొమ్మిదో రోజున దుర్గామాత భక్తులకు మహాదుర్గ, సిద్ధిదాత్రి అవతారాలలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గామాత మండపాల వద్ద వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య యజ్ఞ హోమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న దాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఉదయం కుంకుమార్చనలు, సాయంత్రం వేళల్లో మహిళలు మండపాల వద్ద ప్రత్యేకంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. జాన్కంపేట్ గ్రామంలోని దుర్గా మండపం వద్ద చిన్నారులను నవదుర్గ మాతల అవతారంలో అలరించడం ఈ ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా వేద మంత్రోచ్చరణల మధ్య కన్యా పూజ నిర్వహించి, నవదుర్గ రూపంలో ఉన్న బాలికలకు భక్తితో వాయినాలు సమర్పించారు. ఆయా గ్రామాలకు చెందిన స్థానిక నాయకులు, వందేమాతరం, య ఊత్ సభ్యులు పాల్గొన్నారు.

**మందమర్రి :** కెకె 1 సిఎస్పి వద్ద అమ్మవారి గుడిలో నవరాత్రి ఉత్సవాల్లో పదో రోజు సందర్భంగా దుర్గాభవాని అమ్మవారు మహిషాసురమర్ధిని అవతారంలో దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి దర్శనం చేసుకుని అన్నమహా ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమానికి తహసీల్దార్ సతీష్ విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆలయ పూజారి నర్సింగ్ సాంప్రదాయ బద్ధంగా కార్యక్రమాన్ని నిర్వహించగా, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రూప్-1 ఉద్యోగం సాధించిన నగురు అనిల్‌కు ఘనసన్మానం



**ప్రజాపక్షం/జన్నారం :** ఇటీవల ప్రకటించిన గ్రూపు1 ఫలితాలలో జన్నారం మండలం పొనకల్ గ్రామానికి చెందిన నగురు శ్రీహరి దాస్ భాగ్యలక్ష్మి దంపతుల తృతీయ కుమారుడు నగురు అనిల్ డిఎస్పిగా సెలెక్ట్ అయిన సందర్భంగా జన్నారం మండల బిసి సంఘం నాయకులు శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన యువకుడు డిఎస్పిగా నియమకం కావడం సంతోషంగా ఉందని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయి పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిసి కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో కన్వీనర్ కడార్ల నరసయ్య, మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడేపు లక్ష్మీనారాయణ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య, కొంతం శంకరయ్య, మూల భాస్కర్ గౌడ్, గూడ అశోక్, ఐలవేణి రవి, కుంట మహేష్, ఆంద్ర పురుషోత్తం, గుడ్ల రాజన్న, ముదురుకోల రవి, రమేష్, నగురు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు



ప్రజాపక్షం/నిజాంసాగర్: మహ్మద్‌నగర్ మండలకేంద్రంలో బుధవారం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మహ్మద్‌నగర్‌శాఖ ఆధ్వర్యంలో విజయదశమి శతాబ్ది ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా భూనేకర్ సంతోష్, కామారెడ్డి జిల్లా తపస్ ప్రధాన కార్యదర్శి వక్త,భాజా ప్రసాద్, జిల్లా శారీరక ప్రముఖ్ పిట్లం కండ కార్యవాహ రాజగిరి మహేష్, స్వయంసేవకులు మోహన్, రవికిరణ్, ప్రవీణ్, యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత





**ప్రజాపక్షం/ఆర్మూర్ :** వివిధ కారణాలతో ఇబ్బందులు పడుతున్న లబ్ధిదారులకు మంజూరైన సిఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి ఆదేశానుసారం మండలంలోని చేపూర్ గ్రామంలో మంగళవారం మాజీ జడ్పీటీసీ సారంగా సాందన్న బీజేవైయం మండల అధ్యక్షులు సతీష్ బబ్లు చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. చెక్కులు అందుకున్న వారిలో బొంగోని నవీన్‌గౌడ్‌కు రూ.39000, రతం భూమన్నకు రూ.14000, మండల గంగాధర్‌కు రూ.6000,బుర్రోల్ల నవ్యశ్రీ రూ.15000, ఎడ్ల శృతికి రూ.31000, శెట్టి మాధురి రూ. 11500, ఉన్నారు. కార్యక్రమంలో నర్సయ్య, డాక్టర్ సత్యనారాయణ, బాలనర్సయ్య పాల్గొన్నారు.

**మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని దొన్కల్ గ్రామంలో మంగళవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు గడ్డం అనిల్, యూత్ ప్రెసిడెంట్ బాస మల్లికార్జున్, కాంగ్రెస్ కార్యకర్తలు జిన్న అరుణ్, చింతకింద రవి బొట్టు పాల్గొన్నారు. ఈ చెక్కులు మంజూరు కావడానికి సహకరించిన బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ముత్యాల సునీల్ కుమార్ కు లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వృద్ధులకు, అనాథలకు సేవ చేయడం అదృష్టం



**ప్రజాపక్షం/జన్నారం :** వృద్ధులకు, అనాథలకు సేవ చేయడం అదృష్టం అని, సమాజంలోని యువత సేవా భావం అలవర్చుకోవాలని తుడుం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు అన్నారు. బుధవారం జన్నారం మండల కేంద్రంలోప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా తుడుం చారిటబుల్ ట్రస్ట్ కవ్వాల్ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ వృద్ధులకు వృద్ధులు పసి పిల్లలతో సమానమని, వృద్ధాప్యంలో వారికి అన్ని విధాల సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు, చైర్మన్ తుడుం రాజలింగు, వైస్ చైర్మన్ తుడుం జ్యోతి, సెక్రటరీ రిక్కాజి వనజ, జాయింట్ సెక్రటరీ రిక్కాజి రాజేష్, వేంకట్, జాడి గంగాధర్, నీలం రాజన్న, తుడం రాజలింగు తదితరులు పాల్గొన్నారు.

## బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడిగా విఠల్ గౌడ్



**ప్రజాపక్షం/ఎడపల్లి:** జాతీయ బీసీ సంక్షేమ సంఘం బోధన్ నియోజకవర్గ అధ్యక్షులుగా ఎడపల్లి మండలం ఠాణాకలాన్ గ్రామానికి చెందిన అమర విఠల్ గౌడ్ నియమితులయ్యారు. సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ ఎంపీ ఆర్.కృష్ణయ్య ఆదేశాల మేరకు ఈ నియామకాన్ని సంఘం జిల్లా అధ్యక్షులు కెంపుల నాగరాజు ఖరారు చేస్తూ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. సంఘం పటిష్టతకు కృషి చేయాలని, నియోజకవర్గంలోని బహుజనుల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం నిరంతరం పోరాడాలని ఈ సందర్భంగా అమర విఠల్ గౌడ్‌కు కెంపుల నాగరాజు సూచించారు. అనంతరం విఠల్ గౌడ్ మాట్లాడుతూ.. తనపై ఉంచిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వర్తిస్తానని, బీసీల కోసం అంకిత భావంతో పని చేస్తానని తెలిపారు.

## గంజాయి తాగుతూ పట్టుబడ్డ ఇద్దరు యువకులు

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండలం జానకంపేట్ గ్రామ శివారులోని బాసర రోడ్డులో ఎడపల్లి పోలీసులు నిర్వహించిన పెట్రోలింగ్‌లో జాన్కంపేట్‌కు చెందిన ఇద్దరు యువకులు గంజాయి సేవిస్తూ పట్టుబడ్డారు. వారిని అరెస్ట్ చేసిన పోలీసులు, వారి వద్ద నుంచి రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. జాన్కంపేట్ గ్రామం నుంచి నవీపేట్ గ్రామానికి వెళ్లే దారిలో, రైల్వే గేటు దాటిన తరువాత ఓ వెంచర్‌లో ఇద్దరు యువకులు గంజాయి తాగుతున్నారనే విశ్వసనీయ సమాచారం పోలీసులకు అందింది. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసు బృందాన్ని చూసి, ఆ ఇద్దరు యువకులు పారిపోవడానికి ప్రయత్నించారు. పోలీసులు వారిని వెంబడించి పట్టుకున్నారు. నిందితులను పోలీస్ స్టేషన్‌కు తరలించి, పరీక్ష నిర్వహించగా, గంజాయి సేవించినట్లు పాజిటివ్ నివేదిక వచ్చింది. గంజాయి కొనుగోలుకు ఉపయోగించిన రెండు మోబైల్ ఫోన్లతో సహా కోర్టులో హాజరు పరిచి తదుపతి చట్టపరమైన చర్యల కోసం ఉన్నతాధికారులను కోరినట్లు ఎడపల్లి పోలీసులు తెలిపారు.

## నేడు మాంసం విక్రయాలు నిషేదం

**ప్రజాపక్షం/ తాండూర్ :** అక్టోబర్ 2 గాంధీ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో మాంసం వినియోగం నిషేధం అని, గురువారం మాంసం వ్యాపారులు తమ దుకాణాలను తెరవకుండా బంద్ చేయాలని తాండూర్ ఎంపడిఓ పి. శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. నిబంధనలను అతిక్రమించి దుకాణాలు తెరిచిన మాంసం విక్రయాలు నిర్వహించిన వారిపై చర్యలు తీసుకోబడతాయని ఆయన అన్నారు.

## రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని ఇద్దరికీ తీవ్ర గాయాలు



**ప్రజాపక్షం/ఎడపల్లి:** అతివేగం, నిర్లక్ష్యం కారణంగా జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన బుధవారం ఎడపల్లి మండలంలోని బాపునగర్ సమీపంలో చోటుచేసుకుంది. స్థానికులు అందించిన సమాచారం ప్రకారం.. బాపు నగర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన బైక్‌పై మహిళతో కలిసి ఎమ్మెస్సీ ఫారం నుంచి జాన్కంపేట్ వైపు వెళ్తున్నాడు. వారు బాపునగర్ వాగు వద్దకు చేరుకోగానే వడ్డేపల్లి గ్రామానికి చెందిన ఓ యువకుడు అతివేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతున్న మరో బైక్ వారిని బలంగా ఢీకొట్టింది. దీంతో బాధిత వ్యక్తులు ప్రయాణిస్తున్న బైక్ అదుపు తప్పి డివైడర్‌పై పడింది. దీంతో బైక్‌పై ఉన్న ఆ వ్యక్తి ఆ మహిళ ఇద్దరు కిందపడిపోయారు. ప్రమాదంలో వారి చేతికి, తలకు తీవ్ర గాయాలై రక్తస్రావమైంది. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించిన స్థానికులు క్షతగాత్రులను హుటాహుటిన నిజామాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి ఆస్పత్రిలో చికిత్స జరుగుతోంది.

## దసరా సందర్భంగా క్రీడలు



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** దసరా సందర్భంగా నాలుగు రోజుల పాటు క్రికెట్ జిపిఎల్ గో డిసెర ప్రీమియం లీగ్ నిర్వహించారు. బుధవారం ఫైనల్ మ్యాచ్ విన్నర్ మొదటి బహుమతి 10,000 స్పాన్సర్ గైని శ్రీనివాస్ రన్నర్ రెండో బహుమతి కదం దత్తు పటేల్ 6000 చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది.మేనేజ్మెంట్ సాయినాథ్ నరేష్ రాజేందర్ రెడ్డి విన్నర్ టీం కెప్టెన్ అశోక్ రన్నర్ టీం కెప్టెన నరేష్ గ్రామ యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్థానిక పోరులో కాంగ్రెస్‌దే పైచేయి

* కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితెల ప్రణవ్
* కుల గణన, కామారెడ్డి బీసి డిక్లరేషన్ విజయవంతంగా పూర్తి
* బీసిలను మోసం చేస్తున్న పార్టీలు బిజెపి, బిఆర్ఎస్



**ప్రజాపక్షం / హుజురాబాద్ :** ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు, కామారెడ్డి డిక్లరేషన్‌లో చెప్పినట్లు బిసిలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేశామని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అనేక సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో హుజురాబాద్‌లోని 5ఎంపిపి, 5జెడ్పిటిసి స్థానాలు, గ్రామాల్లో ఎంపిటిసి, సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలను గెలుచుకుంటామని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితెల ప్రణవ్ అన్నారు. బుధవారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ దుర్గామాత ఆశీర్వాదం వలన ప్రతి ఒక్కరు ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. 20 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో, ప్రజలు సంతోషంగా ఉన్నారని, 20 నెలల్లో రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, సన్న బియ్యం, రైతులకు రుణ మాఫీ, 9 రోజుల్లో 9వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేశామని అన్నారు.

**ఎమ్మెల్సీగా, విప్‌గా, ఎమ్మెల్యేగా నియోజకవర్గానికి కౌశిక్ రెడ్డి చేసింది శూన్యం.**

పార్టీ ఇంచార్జీగా తాను హుజురాబాద్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, ఇప్పటికే పలుమార్లు చెప్పానని, దానికి అనుకూలంగా ఎస్టిఎఫ్ నిధులతో ప్రొసిడింగ్ కాపీలు ఇచ్చామని, హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలీటిలకు చెరో 15 కోట్లు మంజూరు చేపించామని అన్నారు. ఆ నిధుల ద్వారా పట్టణాల్లోని సిసి రోడ్లు, డ్రైనేజి వ్యవస్థ అభివృద్ధికి శ్రీకారం చూపెడతామని అన్నారు. ఉప ఎన్నికల తరువాత కౌశిక్ రెడ్డి నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి శూన్యమని అన్నారు. పదేళ్లలో ఒక్క డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇయ్యనందుకు రేషన్ కార్డు ఇవ్వనందుకు బిఆర్ఎస్‌కు ఓటువేయాలాఅనిప్రశ్నించా రు.

**ప్రజా పాలనలో ప్రజా ఆశీర్వాదం కాంగ్రెస్ నాయకులపై ఉంటుంది.**

కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి వచ్చిన తరువాత ప్రజా అభివృద్ధి దిశగా, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రతి ఇంటికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నామని, వాటి అమలులే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు రక్ష అని ప్రణవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిఎస్‌పిగా ఎంపికైన మహేశ్వరిని సన్మానించిన సిపి



**ప్రజాపక్షం/కరీంనగర్:** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గ్రూప్1 ఫలితాల్లో అత్యున్నత విజయాన్ని సాధించి డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ) గా ఎంపికైన మానకొండూర్ మండల కేంద్రానికి చెందిన మొదుంపల్లి మహేశ్వరిని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం బుధవారం అభినందించారు. కమిషనర్ కార్యాలయంలో సీపీని కలిసిన మహేశ్వరిని, సీపీ గౌస్ ఆలం శాలువాతో సత్కరించి, ఆమె అంకితబావం, కృషిని ప్రశంసించారు. ఉన్నతమైన పోలీస్ అధికారిగా ప్రజాసేవలో తనదైన ముద్ర వేయాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా మహేశ్వరి వెంట ఆమె తల్లి శంకరమ్మతో పాటు శేఖర్, శివలింగం,కనకం శ్రీనివాస్,రాజేందర్ లు ఉన్నారు.

# పెయింటర్ కార్మికుడి ఆత్మహత్య

## వలస కార్మికుల రాకతో పని దొరకక, మనస్తాపంతో మృతి..యూనియన్ ఆందోళన..

**ప్రజాపక్షం/బైంసా:** బైంసా పట్టణంలోని బైల్ బజార్ ప్రాంతానికి చెందిన పెయింటర్ కార్మికుడు తిరుపులే రామచందర్ (తండ్రి :గ్యానేశ్వర్) మృతి పలు ప్రశ్నలు లేవనెత్తుతోంది.గత 20 సంవత్సరాలుగా పెయింటర్ వృత్తి చేస్తున్న రామచందర్,ఇటీవల పని దొరక్క ఆర్థిక సమస్యలతో సతమతమయ్యాడు.పని దొరకక,కు టుం బ సమస్యలు గత కొంతకాలంగా ఇతర రాష్ట్రాల నుండి వలస కార్మికులు బైంసాకు పెద్ద సంఖ్యలో రావడం వల్ల స్థానిక పెయింటర్లకు పని దొరకడం కష్టమైం ది. దీని కారణంగా రామచందర్ కు కూడా పని లభించకపోవడంతో ఇంటిలో ఆర్థిక సమస్యలు తలెతాయి.ఈ సమస్యల కారణంగా భార్య గంగా సాగరతో గొడవలు జరిగాయని,దాంతో ఆమె తన పుట్టింటికి (కుస్లి గ్రామం) వెళ్లిపోయిందని సమాచారం.భార్య వెళ్లిపోవడం,ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపం చెందిన రామచందర్ మంగళవారం రోజున తన ఇంటిలోనే మృతి చెందడం స్థానికంగా విషాదాన్ని నింపింది.

**యూనియన్ ఆగ్రహం,డిమాండ్**

బైంసా పెయింటర్ యూనియన్ (ఏఐటీయూసీ) ఈ మరణాన్ని తీవ్రంగా పరిణిస్తోంది.ఇతర రాష్ట్రల కార్మికుల కారణంగా స్థానిక కార్మికులకు పని దొరకడం లేదని,దీంతో ఆర్థిక సమస్యలు తీవ్రమవుతున్నాయని యూనియన్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యపై గతంలో ఆర్డీఓ కి,ప్రస్తుత అడిషనల్ కలెక్టర్,లేబర్ ఆఫీసర్‌కి యూనియన్ తరుపున విన్నవించినప్పటికీ,అధికారులు స్పందించకపోవడం వల్లే ఈ దురదృష్టకర మరణం సంభవించిందని యూనియన్ ఆరోపించింది.యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు ఒక ప్రకటనలో తాము తదుపరి చర్యలు (ఆందోళన) తీసుకోకముందే,ఉన్నతాధికారులు ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని,స్థానిక కార్మికులకు ఉపాధి కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# రాష్ట్ర చరిత్రలో అరుదైన ఘనత,ఫారెస్ట్ బీట్ అధికారికి ఉస్మానియా డాక్టరేట్





**ప్రజాపక్షం/నిర్మల్ రూలర్ :** అటవీ సంరక్షణ విధుల్లో ఉంటూనే ఉన్నత విద్యా పరిశోధనలో అరుదైన విజయాన్ని సాధించి,రాష్ట్ర చరిత్రలో ఒక కొత్త అధ్యాయాన్ని లిఖించారు.నిజమాబాద్ జిల్లాకు చెందిన ఫారెస్ట్ బీట్ అధికారి (ఎఫ్‌బిఓ) డా.మాలవత్ రాజేందర్,బీట్ అధికారి హోదాలో ఉండి,ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యాలయం(ఓయు)నుండి డాక్టరేట్ (పిహెచ్.డి) పట్టా పొందిన మొట్టమొదటి వ్యక్తిగా ఆయన నిలిచారు.ఈ అపూర్వ ఘనతకు అటవీ ముఖ్య సంరక్షణ అధికారి(పిసిసిఎఫ్) శరవనన్ ఐ.ఎఫ్.ఎస సహా ఉన్నత అధికారులు అభినందనలు తెలిపారు.

**పరిశోధన అంశం..ఔషద ప్రాముఖ్యత..**

బాసర సర్కిల్,నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ డివిజన్,సిరికొండ రేంజ్ పరిధిలో ఎఫ్‌బిఓ గా పనిచేస్తున్న డా.రాజేందర్ "వృక్షజీవరసాయన శాస్త్రం" లో తమ పరిశోధనను పూర్తి చేశారు.ప్రొఫెసర్ కరుణ రూపుల పర్యవేక్షణలో చేపట్టిన ఈ పిహెచ్.డి పరిశోధన యొక్క ప్రధాన అంశం "పైటో కెమికల్ స్క్రీనింగ్ అండ్ ఆంటీ మైక్రో బియల్ యాక్టివిటీ ఆన్ మధుకా లొంగిపోలియా(ఇప్ప),వాండ టెస్సెలాట(గ్రే ఆర్చిడ్)" రాజేందర్ తన పరిశోధనలో నిజామాబాద్ జిల్లాలోని మంచిప్ప రిజర్వ్ ఫారెస్ట్ నుండి సేకరించిన ఔషధ మొక్కలు,ఆధునిక ఔషధ తయారీలో వాటి ప్రాముఖ్యతపై లోతైన అధ్యయనం చేసి,పలు అంతర్జాతీయ జర్నల్స్‌లో పేపర్లను ప్రచురించారు.

**వాండ టెస్సెలాట ప్రత్యేకత..**

ముఖ్యంగా ఆయన పరిశోధించిన వాండ టెస్సెలాట (గ్రే ఆర్చిడ్) అనే మొక్క ఎపిఫైట ఏరియాల్ ప్లాంట్ అని వివరించారు.ఈ మొక్కకు నీరు లేదా మట్టి అవసరం లేకుండా,గాలిలోని తేమను తీసుకుంటూ,అతిథేయి మొక్కపై ఆధారపడి జీవిస్తుంది.ఇది అతిథేయి మొక్కకు ఎలాంటి హాని చేయకుండా కిరణజన్య సంయోగ క్రియ చేసుకుంటుంది.ఈ అద్భుతమైన మొక్క మధుమేహం,క్యాన్సర్,హైపర్‌టెన్షన్,రుమాటిజం వంటి రోగాలకుచికిత్సలోఎంతోఉపయోగకరమనిఆయనతెలిపారు

**వ్యక్తిగత నేపథ్యం...భవిష్యత్తు ప్రణాళికలు..**

భీంగల్ మండలం,పిప్రి (జాగీర్) గ్రామపంచాయతీ పరిధిలోని మహాలక్ష్మి తండాకు చెందిన మాలవత్ రాజేందర్ 2012 లో అటవీ శాఖలో బీట్ అధికారిగా నియామకమై,2018లో పిహెచ్.డి ప్రవేశ పరీక్షలో ప్రథమ ర్యాంకు సాధించారు.భవిష్యత్తులో ఔషధ మొక్కలపై మరింత విస్తృత పరిశోధనలు,కొత్త జాతుల గుర్తింపు,అంతరించిపోతున్న వృక్షజంతు జాతుల సంరక్షణపై అధ్యయనాలు చేయనున్నట్లు డి.రాజేందర్ తెలిపారు.ముఖ్యంగా ములుగుసిద్దిపేటలోని అటవీ విశ్వవిద్యాలయంలో పరిశోధనలకు అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# నిర్మల్ బంగారు బజార్‌లో పన్నుల దోపిడీ!

## నిర్మల్ 'జీరో దందా'పై ఐటీ కొరడా.. అక్రమార్కులు తెల్ల కాగితాల గీతలతో కోట్లు కొల్లగొడుతున్నా ఎందుకీ ఉదాసీనత.?

**ప్రజాపక్షం/నిర్మల్:** నిర్మల్ జిల్లా కేంద్రంలోని బంగారు బజార్ లో జోరుగా సాగుతున్న జీరో దందా వెలుగులోకి వచ్చినప్పటికీ,ఆదాయపన్ను(ఐటీ) శాఖ,సెంట్రల్ ఎక్సైజ్ కస్టమ్స్ అధికారుల దాడుల కేవలం తూతూ మంత్రంగానే జరిగాయని స్థానికంగా తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.దాదాపు వందకు పైగా బంగారు దుకాణాలు ఉన్న నిర్మల్‌లో,సంవత్సరాలుగా జరుగుతున్న ఈ పన్నుల దోపిడీపై ఐటీ శాఖ ఎట్టకేలకు దృష్టి సారించినా,దాని చర్యల్లో పారదర్శకత కొరవడడం అనేక సందేహాలకు తావిస్తోంది.పట్టణంలోని అనేక మంది బడా బంగారు వ్యాపారులు కస్టమర్లకు రసీదులు లేదా బిల్లులు ఇవ్వకుండా,కేవలం తెల్ల కాగితం మీద గీతలు గీసి లావాదేవీలు నిర్వహిస్తున్నారు.దీని వల్ల ఆ లావాదేవీలు లెక్కల్లోకి రాకుండా పోయి,ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఆదాయ పన్ను,జీఎస్టీ వంటి పన్నులు పూర్తిగా ఎరవేతకు గురవుతున్నాయి.ఇది ప్రభుత్వ ఖజానాకు కోట్ల రూపాయల నష్టాన్ని కలిగిస్తోంది.రోజురోజుకు డిజిటల్ రంగం వేగంగా పుంజుకుంటున్న ఈ సమయంలో కూడా అక్రమార్కులు పాత పద్ధతుల్లో పన్నులు ఎగ్గొట్టడం విస్మయం కలిగిస్తోంది..

బడా షాపులపై ఉదాసీనత..

మామూళ్ల మత్తులో అధికారులు..!

ఐటీ శాఖ నిర్వహించిన ఈ మెరుపు తనిఖీలు కూడా కేవలం నామమాత్రంగానే జరిగాయని,ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేసేలా లేవని ప్రజలు ఆరోపిస్తున్నారు.100కు పైగా దుకాణాలు ఉన్న బజార్‌లో,అధికారులు కేవలం కొన్ని షాపులకే పరిమితమై లేదా సమగ్ర విచారణ లేకుండా వ్యవహరించడం వెనుక మతలబు ఏంటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.అధికారులు మామూళ్లకు అలవాటు పడి,బడా వ్యాపారులను వదిలిపెట్టి,నామమాత్రపు తనిఖీలతో సరిపెడుతున్నారనే విమర్శలు రోజు రోజుకు పెరుగుతున్నాయి.అందుకే.దాడులు జరిగినప్పటికీ జీవో దంగా యథేచ్ఛగా కొనసాగుతోందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

జీరో దందా కట్టడికి ప్రభుత్వ యంత్రాంగంపై ఒత్తిడి..

కొన్ని సంవత్సరాలుగా ఈ పన్ను ఎగవేత జరుగుతున్నా,ఆదాయపన్ను శాఖ ఇంతకాలం ఎక్కడికి వెళ్లిందని పలువురు ప్రశ్నిస్తున్నారు.అధికారుల ఉదాసీనత కారణంగానే ఈ అక్రమ వసూళ్లు ఆగడం లేదని,అక్రమార్కులు కోట్లు కొల్లగొడుతున్నా ప్రభుత్వ యంత్రాంగం ఉదాసీనంగా ఉండడం సరికాదని విమర్శిస్తున్నారు.ఈ నేపథ్యంలో జోరుగా సాగుతున్న జీరో దందా ను సమర్థవంతంగా అరికట్టేందుకు ప్రభుత్వ యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలనే డిమాండ్ పెరుగుతోంది.కేవలం దాడులతో సరిపెట్టకుండా,పారదర్శకతను పెంచి,పన్నులు ఎగ్గొట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అక్రమార్కులపై ప్రత్యేక నిఘా అవసరం..

నిర్మల్‌లో జరుగుతున్న ఈ అక్రమ లావాదేవీల వల్ల ప్రభుత్వానికి ఆర్థికంగా నష్టం కలగడమే కాకుండా,నిజాయతీగా పన్నులు చెల్లించే వ్యాపారులపై కూడా తీవ్ర ప్రభావం పడుతోంది.పన్ను ఎగవేసే వ్యాపారులు తక్కువ ధరలకు విక్రయించే అవకాశం ఉండటంతో,నిబంధనలు పాటించే వారు పోటీలో వెనుకబడిపోతున్నారు.ఈ పరిస్థితి మారాలంటే,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఒక ప్రత్యేక విచారణ బృందాన్ని ఏర్పాటు చేయాలి,కేవలం దాడులకే పరిమితం కాకుండా,గత ఐదేళ్ల లావాదేవీల రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసి,పన్ను ఎగవేతకు పాల్పడిన వారిపై భారీ జరిమానాలు విధించాలి.అప్పుడే ఇతర వ్యాపారులకు భయం ఏర్పడి,డిజిటల్ లావాదేవీలు పెరిగి,ప్రభుత్వ ఖజానాకు న్యాయం జరుగుతుంది.ఈ అక్రమాలను అరికట్టి,ప్రభుత్వ ఆదాయాన్ని రికవరీ చేయడంలో అధికార యంత్రాంగం ఎంతవరకు విజయం సాధిస్తుందో వేచి చూడాలి..